31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 04 మార్చి 2026 పేజీలు : 8

## జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా హోలీ వేడుకలు

### జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా హోలీ వేడుకలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల , మార్చి 3:** జగిత్యాల జిల్లాలో మంగళ వారం హోలీ వేడుకలను ప్రజలు, ఉద్యోగులు, అధికారులు ఒకరి పై ఒకరు రంగులు చల్లుకుని ఘనంగా జరుపుకున్నారు. జగిత్యాల ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఇంటికి నాయకులు, ఉద్యోగులు చేరుకుని ఆయనకు రంగులు పూసి వేడుకలను నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో హోలీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పోలీస్ అధికారులు, సిబ్బంది తో ఉత్సహంగా, సంతోషంగా హోలీ వేడుకలు జరుపుకున్నారు. హోలీ సందర్భంగా ఎస్పీ జిల్లా ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ రంగుల పండుగ హోలీ అందరికీ సంతోషం కలగాలని, మీ జీవితాల్లో కొత్త ఉత్సాహాన్ని, వెలుగులను నింపాలని ఆకాంక్షించారు ఈ వేడుకల్లో డీఎస్పీలు వెంకటరమణ, రఘు చందర్, రాములు, సిఐలు కరుణాకర్,రామ్ నర్సింహారెడ్డి,రవి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు వేణు, సైదులు, ఎస్.ఐలు నరేష్, సతీష్ పాల్గొన్నారు.

## అలా వైకుంఠపురం... ఇలా ధర్మపురి





**రామ కిష్టయ్య సంగన భట్ల...**

ధర్మపురి క్షేత్రం బ్రహ్మోత్సవాలలో అంతర్భాగంగా, మంగళ వారం నిర్వహించిన శ్రీ యోగానంద నృసింహుని డోలోత్సవ సందర్భంగా, అపర వైకుంఠపురియై అలరారింది. రాష్ట్రంలోని మారుమూలల నుండే గాక, రాష్ట్రేతర ప్రాంతాల నుండి జానపదుల బృంద గానాలు, భగవన్నామ స్మరణలు, జయజయ ధ్వనాలు, మంగళ వాద్యాలు, భక్తి సంగీతాలు మమేకమై క్షేత్రంలో భక్తి పారవశ్యం అంబరాన్ని చుంబించింది. మొక్కులు చెల్లించడానికి సోమ వారం రాత్రి నుండే తరలి వచ్చిన భక్తుల, యాత్రికులతో ఆది వారం ప్రాచీన క్షేత్రం అశేష జనసంద్రమైంది. నరసింహ శతక పద్యాలు, అన్నమయ్య కీర్తనలు, త్యాగరాజ కృతులు, భక్తి సంగీతాలు, హరికథా కాలక్షేపాలు, అలౌకిక ఆనం దాన్ని ఆస్వాదింపజేస్తూ, ఆధ్యాత్మిక లోకాల్లో విహరింప జేశాయి. బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన కోరిన కోర్కెలు తీర్చే యోగా నంద నారసింహుని డోలోత్సవ, అలాగే హోలీ, చంద్ర గ్రహణం సందర్భంగా గోదావరిలో స్నానాలను సుదూర ప్రాంతాలకు చెందిన అశేష భక్తులు సంప్రదాయా చరణలో భాగంగా ఆచరించారు. దేవాలయాలలో గండాదీపం, వల్లుబండ, కోడె మొక్కులు, తలనీలాలు, పట్టెనామాలు, కోరమీసాలు తదితర మొక్కులను తీర్చుకున్నారు. వైభవంగా యోగానందుని డోలోత్సవం బ్రహ్మ పుష్కరిణిలో నిర్వహించిన శ్రీయోగానంద నరసింహుని డోలోత్సవ కార్యక్రమం వైభవోపేతంగా జరిగాయి. ఏటా సాయంత్రం నిర్వహించే స్వామి వారి తెప్పోత్సవ, డోలోత్సవాల క్రమంలో... ఈ ఏడు ధర్మపురి క్షేత్ర చరిత్రలో తొలి సారి, చంద్ర గ్రహణం సందర్భంగా తెప్పోత్సవం రద్దు చేసి, ఉదయం వేళలో కేవలం డోలోత్సవం గంట వ్యవధిలోనే తంతు ముగించారు.దేవస్థానం ఏసీ, ఈఓ సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో, దేవస్థాన ట్రస్టు బోర్డు అధ్యక్షుడు జక్కు రవీందర్,సభ్యుల పర్యవేక్షణలో, యాజ్ఞికులు పురుషోత్తమా చార్య, వేద పండితులు రమేశ్ శర్మ, ఉప ప్రధానార్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్య, నంబి శ్రీనివాసా చార్యులు, వంశీ, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉదయం 4గంటలకు మూల విరాట్టుకు అభిషేకం, -2లో

## అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటా

◆ పెద్దపల్లి ఎంపీ

### గడ్డం వంశీకృష్ణ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంచిర్యాల) మార్చి 3 :** మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం అన్నారం గ్రామంలో అగ్నిప్రమాదం బాధితులకు పూర్తిస్థాయిలో అండగా ఎంపీ నిలిచారు.కోటపల్లి మండలం అన్నారం గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదం రెండు కుటుంబాలను తీవ్రంగా దెబ్బతీసింది. అగ్నికీలల్లో రెండు ఇళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి.ఘటనపై సమాచారం అందుకున్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ వెంటనే స్పందించారు. స్థానిక ఎస్సైతో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం అందించేందుకు అధికారులను ఆదేశించి, ప్రభుత్వ పరంగా అందాల్సిన అన్ని రకాల సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని పేర్కొన్నారు.

## ప్రజల గుండెల్లో నిలిచిపోయిన వ్యక్తి శ్రీపాదరావు

### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 3 :** ప్రజల గుండెల్లో నిలిచిపోయిన వ్యక్తి మా తండ్రి శ్రీపాదరావు అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం రాత్రి హైదరాబాదులోని హైటెక్ సిటీ లో గల శిల్పకళ వేదికలో శ్రీపాద రావు 89వ జయంతి వేడుకలకు పలువురు ప్ర ముఖులు హాజరయ్యారు. ఈ సందర్భం గా శ్రీధర్ బాబు మాట్లాడుతూ మా నాన్న ఆయన శ్రీపాదరావు ఒక సామాన్య కార్యకర్త ఇంటికి వెళ్లి మృత్యువాత పడ్డారని పేర్కొన్నారు. ఊపిరి ఆగే వరకు ప్రజల కోసమే తపించిన వ్యక్తి శ్రీపాద రావు అని శ్రీధర్ బాబు అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడానికి మంథని ప్రజల కు అండగా ఉండడానికే నేను ఉన్నాను అని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రాజకీయ వారసత్వం అంటే పదవులు కాదు. బాధ్యత అని పేర్కొన్నారు. శ్రీపాదరావు వారసునిగా పుట్టడం నా పూర్వజన్మ సుకృతమని స్పష్టం చేశారు. నాన్న మధ్యలో లేకున్నా ఆయన ఆశయాలను పూర్తిస్థాయిలో కొనసాగిస్తానని సభాముఖంగా అన్నారు. ఆయన ఉస్మానియాలో గోల్డ్ మెడలిస్ట్ గా ఉండి వకాలత్లో గోల్డ్ మెడలజిస్ట్ సాధించారని నల్ల కోర్టును పక్కకు పెట్టి రాజకీయాల్లోకి అడుగుపెట్టారని అన్నారు. నల్లకోటు లాయర్ కన్నా రాజకీయాల్లోనే కోట్లాదిమందికి సేవ చేయచ్చని దృక్పథం ఎప్పుడూ అనేవారని స్పష్టం చేశారు. ఆయన మంథని ప్రజల సేవ చేయడానికి ముందుగా ధన్వాడ సర్పంచిగా అనంతరం -2లో

## అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్ వెలుగులు

**-ఉచిత కనెక్షన్లతో ఎన్పీడీసీఎల్ సేవలు**

**-జగిత్యాల ఎన్పిడిసిఎల్ ఎస్ఈ సుదర్శనం**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 3 :** పిల్లల భవిష్యత్తుకు వెలుగులు నింపే అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడంలో ఎన్పీడీసీఎల్ కీలక పాత్ర పోషిస్తోందని జగిత్యాల ఎన్పిడిసిఎల్ ఎస్ఈ బొంకూరి సుదర్శ నం అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ఇప్పటి వరకు విద్యుత్ కనెక్షన్ లేని అంగన్వాడి కేంద్రాలకు ఉచితంగా విద్యుత్ కనెక్షన్లు అందిస్తున్నామని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పనిచేస్తున్న అంగన్వాడి కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం లేని కేంద్రాలను గుర్తించి, కనెక్షన్లు మంజూరు చేస్తున్నామన్నారు. అంగన్వాడి కేంద్రా లకు విద్యుత్ సౌకర్యం కల్పించే పనుల దిశగా విద్యుత్ కనెక్షన్లు, అంతర్గత వైరింగ్, ఇతర సదుపాయాలు వేగవం తంగా పనులు కొనసాగుతున్నాయని ఇది పూర్తిగా ఉచితమని చెప్పారు. చిన్నారుల కోసం నిర్వహించే ప్రీ-స్కూల్ కార్యకలాపాలు, పోషకాహార పంపిణీ, ఆరోగ్య సేవలు సజావుగా సాగేందుకు విద్యుత్ సౌకర్యం ఎంతో గానో దోహదపడుతుందని తెలిపారు. విద్యుత్ వెలుగులతో అంగన్వాడి కేంద్రాల్లో ఫ్యాన్లు, లైట్లు, తాగునీటి మోటార్లు తదితర పరికరాలు సక్రమంగా పనిచేయడంతో పిల్లలు సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించ గలుగుతున్నారని ఎస్ఈ తెలిపారు.

## లక్ష్మినర్సింహస్వామిని దర్శించుకున్న చైర్పర్సన్



**చురకలు విలేకరి,జగిత్యాల,మార్చి 3 :** జగిత్యాల రూరల్ మండలంలోని చల్ గల్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారిని జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనం అందజేశారు.అనంతరం చైర్పర్సన్ మాట్లాడుతూ స్వామి వారి దయతో ప్రజలు అందరూ ఆయురారోగ్యములతో సుఖ సంతోషములతో ఉండాలని ఆకాక్షించారు.వారి వెంట సర్పంచ్ రాజేందర్,సురేష్,సత్తన్న,దయాకర్,వెంకటేష్,ఆలయ కమిటీసభ్యులు పాల్గొన్నారు.

## అత్యాచారం కేసులో నిందితునికి 20 ఏళ్ల కఠిన కారాగార జైలుశిక్ష

**-బాధిత మైనర్ బాలికకు రూ.3లక్షల పరిహారం**

**చురకలు ప్రతినిధి,జగిత్యాల,మార్చి 3 :** మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడు మహమ్మద్ రజాకు 20 ఏళ్ల కఠిన కారాగార జైలుశిక్ష, రూ.15వేల జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.రత్న పద్మావతి మంగళవారం తీర్పు వెలువరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మల్యాల పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన మైనర్ బాలికను నిందితుడు మహమ్మద్ రజాక్ అనే వ్యక్తి అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడిపై పోక్సో చట్టం కింద, 2022 లో మల్యాల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయగా అప్పటి ఇన్స్పెక్టర్ రమణమూర్తి దర్యాప్తు చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టులో ఆధారాలు సమర్పించగా పిపి, కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షులను ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.రత్న పద్మావతి మంగళవారం నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారగార శిక్ష, రూ.15వేల జరిమాన, బాధిత బాలికలకు 3 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని, పోలీసులు, ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ వేగవంతగా జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారన్నారు.ఈ కేసులో నిందితునికి శిక్ష పడటం పడటం లో కృషి చేసిన పీపీ చీటి రామకృష్ణ రావు, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్ రమణమూర్తి, సిఎంఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కాని స్టేబుల్ సాగర్, సిఎంఎస్ కానిస్టేబుల్స్ శ్రీధర్ ,కిరణ్ కుమార్లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## వెల్గటూర్లో హోలీ రంగుల కేళి

**-చంద్రగ్రహణ ప్రభావం రాత్రి వరకు నిర్మానుష్యంగా పురవీధులు**



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,మార్చి 03 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో మంగళ వారం హోలీ పండుగను యువతీ, యువకులు,చిన్నారులు ఘనంగా జరుపుకున్నారు.చంద్రగ్రహణం సందర్భంగా బుధవారం హోలీ జరుపుకోవాలని కొంతమంది పండితులు సూచించినప్పటికీ ప్రభుత్వం సెలవు ప్రకటించిన రోజే హోలీ సంబరాలు జరుపుకున్నారు. ఉదయంనుండే మండల కేంద్రం వెల్గటూర్లో నాయకులు,యువకులు రంగులు చల్లుకొంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకొని ఆనందోత్సవాలతో వేడుకలు జరుపుకున్నారు.ఉదయం నుండి మధ్యాహ్నం వరకుహోలీసంబరాలు జరుపుకున్న ప్రజలు చంద్రగ్రహణం ప్రభావంతో ఇంటికే పరిమితమయ్యారు. చాలావరకు వ్యాపార, వాణిజ్య దుకాణాలుమూసివేయడంతో రోడ్లన్నీనిర్మానుష్యంగామారాయి. ఉదయం హోలీ వేడుకల్లో ప్రజా ప్రతినిధులతో పాటు, నాయకులు, యువత, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# అలా వైకుంఠపురం... ఇలా ధర్మపురి

**మొదటి పేజీ తరువాయి...**పూజలు నిర్వహించారు. ఉదయం 6గంటలకు శ్రీయోగానంద నారసింహ ప్రధానా ఆలయం నుండి వేద మంత్రాలతో, మంగళ వాద్యాలతో భక్తజనం తోడురాగా, నారసింహుని ఉత్సవ మూర్తులను బ్రహ్మ పుష్కరిణి వద్దకు ఊరేగింపుగా కొని తెచ్చారు. అనంతరం తెప్పోత్సవం రద్దు చేసి, నేరుగా బ్రహ్మపుష్కరిణి మధ్య వేదికపై గల భోగ మంటపములో గల ఊయలలో స్వామిని ఆసీనుల జేసి డోలోత్సవాన్ని జరపగా భక్తులు జయజయ ధ్వనాలతో ప్రార్ధించారు. ఉత్తర ద్వారం గుండా ప్రత్యేక క్యూలైన్ల ద్వారా, ఇరుకైన మార్గం గుండా లోనికి వెళ్ళి కట్న కానుకలను సమర్పించే అనవాయితీ రద్దు చేసి, అరగంట లాగా డోలోత్సవం జరిపి, స్వామి సేవలను ఇసుక స్తంభం ద్వారా తిరిగి దేవస్థానానికి చేరుకున్నారు.ధర్మపురి సీ ఐ రాం నారాయణ రెడ్డి పర్యవేక్షణలో, ఎస్ ఐ మహేష్, పలువురు సబ్ ఇన్స్ పెక్టర్లు, డివిజన్ లోని పెద్ద మొత్తంలో ఎఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్స్, హోంగార్డులతో పాటు సెక్షన్ల ప్రత్యేక ఆర్మ్ఢ్ పోర్స్ తో ఎలాంటి అవాంఛనీయాలు చోటు చేసు కోకుండా ప్రణాళికా బద్ధంగా వ్యవహరించి భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

## ప్రజల గుండెల్లో
# నిలిచిపోయిన వ్యక్తి శ్రీపాదరావు

**మొదటి పేజీ తరువాయి....** ఎమ్మెల్యేగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్ గా పనిచేశారని ఎప్పుడూ మంథని నియోజక వర్గ అభివృద్ధి కోసమే తపించేవారని స్పష్టం చేశారు. ఆయన అడుగుజాడల్లో నడిచే బాధ్యత మనందరిపై ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అల్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో పాటు ప్రముఖులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా ప్రజలకు వరం ప్రభుత్వ ఆసుపత్రి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి) మార్చి 3.** పెద్దపల్లి జిల్లా ప్రజలకు వరంగా ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్సలు అందుతున్నాయి అని సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ పేర్కొన్నారు.ముఖ్య నగరాల్లోని కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ప్రధాన ఆసుపత్రిలో వైద్య సేవలు అందుతున్నాయి. హైదారాబాద్ లో చేసే అరుదైన శస్త్ర చికిత్సలు సైతం ఇక్కడ చేసి వైద్యులు శభాష్ అనిపించుకున్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రత్యేక చొరవ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీదర్ పర్యవేక్షణలో వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం పెద్దపల్లి సర్కార్ దవాఖానలో సూపర్ ట్రీట్ మెంట్ అందుతుందని రోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించడంలో సర్కార్ దవాఖానా రికార్డు సృష్టిస్తోంది. గత ఫిబ్రవరి నెలకు గాను జిల్లా ఆసుపత్రిలో నమోదు అయిన సేవల వివరాలు ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. 2026 ఫిబ్రవరి నెలలో మొత్తం 22,447 మంది ఔట్ పేషెంట్లు ఆసుపత్రిలో వైద్య సేవలు పొందారు. ఇందులో 9758 మంది జనరల్ మెడిసిన్ విభాగంలో, 660 మంది జనరల్ సర్జరీ విభాగంలో, 4263 మంది చిన్న పిల్లల విభాగంలో, 3364 మంది గైనిక్ విభాగంలో, 410 మంది ఆర్థో విభాగంలో, 1509 మంది కంటి విభాగంలో, 675 మంది ఈ ఎన్ టి విభాగంలో, 1039 మంది చర్మ విభాగంలో, 574 మంది దంత విభాగంలో వైద్య సేవలు పొందారు. 1872 మంది ఇన్ పేషెంట్లుగా వైద్య సేవలు పొందారు. ఇందులో 849 మంది జనరల్ మెడిసిన్ విభాగంలో, 50 మంది జనరల్ సర్జరీ విభాగంలో, 433 మంది చిన్న పిల్లల విభాగంలో, 273 గైనిక్ విభాగంలో, 90 మంది ఆర్థో విభాగంలో, 174 మంది కంటి విభాగంలో ఇన్ పేషెంట్ వైద్య సేవలు పొందారు. 54 ఆర్థో శస్త్ర చికిత్సలు, 81 జనరల్ సర్జరీ శస్త్ర చికిత్సలు, 164 కంటి శస్త్ర చికిత్సలు, 25 చెవి ముక్కు, గొంతు శస్త్ర చికిత్సలు , 409 డెంటల్ శస్త్ర చికిత్సలు చేశారు. గడిచిన నెలలో మొత్తం 184 డెలివరీలు కాగా 27,859 ల్యాబ్ టెస్టులు, 2062 అల్ట్రా సౌండ్ స్కానింగ్, 133 టిఫ్ఫా స్కానింగ్, 722 ఈసిజి, 255 2 డి ఎకో, 1880 ఎక్స్ రే, 724 ఫిజియో థెరపీ, 700 మంది నవజాత శిశువులకు ట్రీట్మెంట్ చేశారు. 308 ఆరోగ్య శ్రీ సేవలు అందాయి. 8 లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, 1 యూరాలజీ శస్త్ర చికిత్స, 9 రూట్ కెనాల్ శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించారు.

**ప్రభుత్వ ఆసుపత్రి సేవలు సద్వినియోగం చేసుకోవాలి. డాక్టర్ శ్రీధర్, సూపరింటెండెంట్.**

జిల్లా ప్రజలు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న అన్ని రకాల వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి. ఆసుపత్రిలో అందే వైద్య సేవల్లో రోగులకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే నేరుగా తనను సంప్రదించవచ్చు. హాస్పిటల్ లో ఎక్కడైనా ఏదైనా ఇబ్బంది కలిగినా, పేషెంట్ సర్వీస్ గురించి సలహాలు,



సూచనలు ఇవ్వవచ్చు. రోగులు, వారి కుటుంబ సభ్యుల సూచనలు పరిగణనలోకి తీసుకుని మరింత మెరుగైన వైద్య సేవలు అందిస్తాం. కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యే విజయ రమణారావు సహాకారంతో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని నెంబర్ వన్ స్థానంలో నిలుపుతాం.

## రంగుల హోలీ రంగేళి రంగుల పండుగ

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 3 :** రంగుల హోలీ రంగేళి అని కల్వచర్ల సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి పేర్కొన్నారు. హోలీ పండుగలో కల్వచర్ల సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి మండలం కల్వచర్ల గ్రామంలో చిన్నారులతో సర్పంచ్ రేండ్ల శారద కుమార స్వామి హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. గ్రామ వాసులందరితో ఉత్సాహం హోలీ పండుగ వేడుకలల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు సర్పంచ్ శుభాకాంక్షలు తెలియజేశారు. రంగుల పండుగ రోజున ప్రతి ఇంటా సుఖసంతోషాలు, శాంతి, సిరి సంపదలు వెలవిరి యాలని, కోలుకున్నారు. ఈ పండుగను సంతో షంగా, మతాలకు అతీతంగా చిన్న పెద్ద తేడా లేకుండా సామరస్యంగా హోలీ వేడుకలు మంగ ళవారం ఘనంగా నిర్వహించారు.



# కోరుట్ల పట్టణంలో ఆనందోత్సవాలతో హోలీ వేడుకలు

**-కాలుష్య రహిత హోలీ సంబరాలను నిర్వహించుకోవాలి**

**చురకలు ప్రతినిధి కోరుట్ల, మార్చి 03 :** సప్తవర్ణాల శోభతో నిండిన వసంతోత్సవ హోలీ సంబరాలను కాలుష్య రహితంగా నిర్వహించుకోవాలని 14వ వార్డు కౌన్సిలర్ రేంజర్ల కళ్యాణి సూచించారు.కోరుట్ల పట్టణంలోని 14వ వార్డులో ఆమె ఆధ్వర్యంలో కాలుష్య రహిత హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ రేంజర్ల కళ్యాణి మాట్లాడుతూ ఆనందోత్సాహాలతో జరుపుకునే కనులవిందైన హోలీ పండుగను వయస్సుతో సంబంధం లేకుండా అందరూ రంగులు పులుముకుంటూ కేరింతలతో



ఉత్సాహంగా జరుపుకుంటారని తెలిపారు.అయితే సంబరాల సందర్భంగా విషపూరిత రసాయనాలతో తయారైన రంగులను ఉపయోగించడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అలర్జీలు,చర్మవ్యాధులు, ఆస్తమా, కంటిచూపు సమస్యలు, వెంట్రుకల రంగు మార్పులు వంటి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు.అందువల్ల సహజంగా లభించే పసుపు, కుంకుమ, బుక్క గులాలు,చెట్ల పూలతో తయారైన సహజ రంగులను ఉపయోగించాలని సూచించారు.ఈ రంగులు శరీరానికి హాని చేయకుండా కాంతి సౌందర్యాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. ప్రజలందరూ విషపూరిత రంగులను దూరంగా ఉంచి,కాలుష్య రహిత హోలీని ఆనందంగా జరుపుకోవాలని



కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ధర్మం పట్ల భక్తుల్లో విశ్వాసం కల్పించడమే గిరిప్రదక్షిణ లక్ష్యం

**-చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మరామ్ మహారాజ్**
**-38వ గిరిప్రదక్షిణకు వేలాదిగా తరలివచ్చిన భక్తులు**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 3 :** హిందువులందరిని ఒక్కటి చేయడం, ధర్మం పట్ల విశ్వాసం కల్పించడమే కొండగట్టు గిరిప్రదక్షిణ లక్ష్యమని చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మరామ్ మహారాజ్ అన్నారు.జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేటలో కొలువై ఉన్న కొండగట్టు ఆంజనేయస్వామి గిరిప్రదక్షిణ చేస్తే శని పీడలు తొలగడమే కాకుండా, పాపం పోయి...పుణ్యం వస్తుందని అందులో భక్తులు సందేహ పడాల్సిన అవసరం లేదన్నారు. పౌర్ణమి సందర్భంగా



మంగళవారం కొండగట్టు 38వ గిరి ప్రదక్షిణ వేలాది మంది భక్తులు తరలిరాగ సురేష్ ఆత్మరామ్ హనుమాన్ విగ్రహం వద్ద ఉదయం పూట పూజ కార్యక్రమాలు నిర్వహించి సుమారు 2 గంటల పాటు భక్తులతో కలిసి జై శ్రీరామ్ నామస్మరణ చేస్తూ గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సురేష్ ఆత్మరామ్ మహారాజ్ అభిభాషణ చేస్తూ...ప్రతి ప్రాణిలో ఆంజనేయస్వామి ఉంటాడని చెప్పారు.గిరిప్రదక్షిణ చేయడం వల్ల భక్తులు శ్రీసీతారామ, లక్ష్మణసహిత హనుమంతుని పరిపూర్ణనుగ్రహం పొందుతారన్నారు. హిందువులను ఒక సామజిక వర్గం అతి భయంకరంగా చూస్తూశీదని మనమందరం ధర్మ మార్గంలో నడుస్తూ ఐక్యతను చాటలని పిలుపునిచ్చారు. దేవాలయాలన్నీ దేశ,ధర్మ రక్షణాలా యలుగా తయారుచేయాలన్నారు. గ్రహణం ఉందని ఉదయం 6 గంటలకే గిరి ప్రధక్షణ ఉంటుందని పిలుపునిస్తే సుమారు పదివేల మంది భక్తులు హనుమాన్ జెండాలు చేతబూని హనుమాన్ సంకీర్తనలు చేస్తూ భక్తి శ్రద్ధలతో గిరిప్రధక్షణలో పాల్గొనడం శుభపరిణామమని సురేష్ మహారాజ్ అన్నారు.అరుణాచల గిరిప్రధక్షణల అనిపిస్తుందని,భవిష్యత్తులో కొండగట్టుకు చాలా ప్రాముఖ్యత ఉంటుందని తెలిపారు.గిరిప్రదక్షిణ చేసినవారికి భూప్రదక్షణ చేసిన పుణ్యము లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బతికేపల్లి మాజీ సర్పంచ్ తాటిపర్తి శోభారాణి,జగిత్యాల నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు క్యారంగుల అరుణ, కరీంనగర్ కార్పొరేటర్ బండ రమణారెడ్డి జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి,బతికేపల్లి సర్పంచ్ ముంజ మహేశ్వరి మధుకర్, ముత్యంపేట మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,వేముల కేశవ రెడ్డి,దొనకంటి రాజేశ్వర్‌రావు,శేఖర్, కస్తూరి దివ్య, శైలజ,లక్ష్మి, శ్రీలత, సంకిటి రవీందర్ రెడ్డి,మనోహర్ రెడ్డి, మాలారెడ్డి,పూరెళ్ల బాబు,సర్పంచులు,నాయకులు, మహిళలు,వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజెన్ల హోలీ సమ్మేళనం

**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 3 :** తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు ఘనంగా హోలీ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో పి. మధు సూదన్, మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్‌లను కలిసి వారికి హోలీ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సీనియర్ సిటిజెన్స్ కార్యాలయం ఆవరణలో హోలీ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ సామాజిక



అంతరాలకు అతీ తంగా వయోబేధం లేకుండా అందరూ కలిసి చేసుకునే సామూహిక వేడుక హోలీ పండుగ అని అన్నారు. సాధారణ రోజుల్లో ఆర్థిక స్థాయిలు, హోదాల వల్ల కలువని వారు కూడా కుల మతాల కతీతంగా హోలీ రోజున కలిసి పోయి వేడుకలు చేసుకుంటారన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,పెన్షనర్ల జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంత్ రెడ్డి, సీనియర్ సిటిజెన్స్ నాయకులు పూసాల అశోక్‌రావు, ఎం.డి. యాకూబ్, కే.సత్యనారాయణ, కే గంగాధర్, నాయిని సంజీవ రావు, కొక్కుల నారాయణ,మానాల కిషన్, సింగం గంగాధర్,పబ్బాశివానందం, వొజ్జల బుచ్చి రెడ్డి, సౌడాల కమలాకర్,స్వామి, ప్రసాద్, బైరి రాధ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## హోళీ సంబరాలు







**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (03) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,యామపుర్, వేములకుర్తి ,బర్దిపుర్,ములరాంపుర్,ఎర్దండి, కోమటికోండాపుర్,వర్షకోండ, డబ్బ, అమ్మకపెట్,ఎర్రాపుర్,ఇబ్రహింపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలో మంగళవారం హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రదాన విదులలో వద్ద గ్రామస్తులు,పెద్దలు పిల్లలు ప్రతి ఒక్కరు రంగుల,తదితర కలర్స్ తో హోలీ సంబరాలు జరుపుకున్నారు.ఒకరినొకరు రంగులను చల్లుకుని ఆనందంలో మునిగితేలారు.ఆత్మీయ మిత్రులతో హోలీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,యువజన సంఘాలు సభ్యులు,యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ చైర్మన్ నివాసంలో హోలీ సంబరాలు



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 3 :** జగిత్యాల పట్టణంలోని మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ నివాసంలో మంగళవారం హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కౌన్సిలర్లు సామల జమున రాజశేఖర్, రాగుల ప్రదీప్, మాజీ కౌన్సిలర్ చుక్క నవీన్ కుమార్, స్థానికులతో కలసి హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బాసి సంజీవ్, సిరిపురం రాజశేఖర్, చంద్రశేఖర్, ఆవారి రాఘవేంద్ర, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పీ చైర్ పర్సన్‌కు ఆహ్వానం



**చురకలు విలేకరి,జగిత్యాల,మార్చి 3 :** జగిత్యాల పట్టణానికి చెందిన ప్రముఖ జ్యోతిష్యులు,వాస్తుశాస్త్ర పండితులు శ్రీమాన్ నంబి వేణుగోపాలచార్య కౌశిక మనుమడు వాసుదేవాచార్యులు వివాహం మార్చి 8న జరగనుండగా, మంగళవారం ఆహ్వాన పత్రికను మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ లకు నంబి వేణుగోపాలచార్యకౌశిక అందించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దావ వసంత సురేష్ నంబి వేణుగోపాలచార్యకౌశిక ఆశీర్వాదం తీసుకున్నారు.

# ధర్మపురి గోదావరిలో గ్రహణ స్నానాలు

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

సుప్రసిద్ధ ప్రాచీన పుణ్యక్షేత్రమైన ధర్మపురి క్షేత్రానికి చంద్ర గ్రహణం సందర్భంగా సుదూర ప్రాంతాలనుండి భక్తులు బస్సులు, ప్రయివేటు వాహనాలలో తరలి వచ్చారు. ఫాల్గుణ శుక్ల పక్ష పౌర్ణిమ మంగళ వారం పూర్వ ఫల్గుణి నక్షత్ర సింహ రాశి యందు కర్కాటక సింహ లగ్న మందు సంభవించింది. కేతు గ్రస్త కృష్ణ వర్ణ ఖగ్రాస గ్రస్తోదిత చంద్ర గ్రహణం కలిసి వచ్చిన సందర్భంలో,పగలు3.20 గంట లకు స్పర్శకాలం నుండి సాయంత్రం 5.04 గంటలకు మధ్య కాలం, 6.48 గంటల మోక్షకాలం వరకు, సాంప్రదా యాచరణాసక్తులైన భక్తులు, స్థానికులు ఈసందర్భంగా పవిత్ర గోదావరి నదిలో చంద్ర గ్రహణ సంబంధిత పట్టు, విడుపు గ్రహణ స్నానాలు ఆచరించి, వేద పండితులు, నదీ పురోహితులచే మహా సంకల్పాదుల ను చెప్పించు కుని, జప,తపో,ధ్యాన,దాన,ధర్మాది సత్కర్మల ను ఆచరించారు. ముత్తయిదువలు వాయనాలను సమర్పించుకున్నారు. స్థానిక, స్థానికేతరులు గ్రహణ మధ్యకాల మంతా గోదావరి నది వద్దే పిల్లా



పాపలతో గడిపారు. గ్రహణ కాలాన్ని పురస్కరించుకుని, క్షేత్రంలోని శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానాంతర్గత ప్రధానాలయాలలో గ్రహణ కాల పూర్వ విధులను నిర్వహించి, నిత్య పూజాదులను నిర్వహించారు.

**గ్రహణం సందర్భంగా ఆలయాల మూసివేత**

చంద్ర గ్రహణాన్ని పురస్కరించుకుని ధర్మపురి దేవస్థానంలోని అన్ని ఆలయాలను మూసి వేశారు. మంగళ వారం దేవస్థానం ఉదయం 4 గంటల నుంచి అభిషేక సాంప్రదాయ పూజలు నిర్వహించి,9 గంటలనుండి ప్రదాన దేవాలయంతో పాటు అను బంధ దేవాలయాలను మూసి వేశారు.తిరిగి బుధ వారం రోజున సంప్రోక్షణ, పుణ్యా హవాచనం , గ్రహణ హోమం అనంతరం ఉదయం యథావిధిగా భక్తులకు దర్శనములు ప్రారంభించడం



చేస్తామని ఈఓ శ్రీనివాస్ తెలిపారు.

**ధర్మపురి క్షేత్రంలో భక్తుల వరద**

ధర్మపురి క్షేత్రంలో, ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ దిన సందర్భంగా మంగళ వారం భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఉదయం దైవ దర్శనాలు చేసుకుని, 8గంటల నుండే టి టి డి ధర్మశాలలో ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన కార్యక్రమం వేలాది మంది వినియోగించు కొన్నారు.గోదావరిలో గ్రహణానంతర మంగళ స్నానాలు ఆచరించి, గోదావరి మాతను పూజించి, మొక్కులు చెల్లించుకు న్నారు. పితృ కర్మలు, పిండ ప్రధానాధి కార్యక్రమాలు నిర్వహించారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు



**చురకలు విలేకరి,జగిత్యాల,మార్చి 3 :** జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంపు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అయిల్నేని వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో మంగళవారం హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ జడ్పీ చైర్పర్సన్.దావ వసంత సురేష్ వేడుకల్లో పాల్గొని ప్రతి ఒక్కరికి హోలీ శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వెలమ సంక్షేమ మండలిలో హోలీ సంబరాలు



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 3 :** జగిత్యాల పట్టణంలోని వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో మంగళవారం హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సభ్యులు ఒకరికొకరు రంగులు పూసుకొని హోలీ శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అయిల్నేని సాగర్రావు, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రావు, కోశాధికారి కృష్ణారావు, ఉపాధ్యక్షులు దివాకర్ రావు, కమలాకర్ రావు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

### వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## ఘనంగా హోలీ వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మంథని) మార్చి 3 :** మంథనిలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు నిర్వహించారు. మంగళవారం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకరి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు అంకరి కుమార్ మాట్లాడుతూ..... రంగుల హరివిల్లుల అందరి జీవితంలో ఆనందాలు ఉండాలని పేర్కొన్నారు. హోలీ వేడుక సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు నిర్వహించినటువంటి ఆర్సాంస్కృతి కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. చిన్నా పెద్ద తారతమ్యం మరిచి సభ్యులందరూ హోలీ వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రావికంటి మనోహర్, ప్రధాన కార్యదర్శి నాంపల్లి రమేష్ లతోపాటు వాకర్స్ రేపాల రమేష్ పోతరాజు సమ్మయ్య లక్కాకుల నాగరాజు బర్ల సంపత్, సతీష్, సత్యనారాయణ రెడ్డి, నూకల శంకర్, ఇసం పెల్లి కొమురయ్య, ఆకుల రాజబాబు, కర్రు శ్రీనివాస్, కుమార్, రవి గౌడ్, వాసు గౌడ్, సమ్మయ్య ఎరుకల పోచయ్య కనుకుట్ల స్వామి ముత్యాల శ్రీనివాస్ ఎడ్ల కిష్టయ్య బండి శ్రీనివాస్, వీర శంకర్ గౌడ్, వికే రవి, సుధాకర్ రెడ్డి, రావుల తిరుమల్, కొమురోజు చంద్రమోహన్, ఆర్ల బాపు, ప్రభాకర్ రెడ్డి వేల్పుల గట్టయ్య తగరం శంకర్ లాల్ మారం సత్యనారాయణ రెడ్డి వేణు విష్ణు భక్తుల రఘు ఆకుల రవి, గంధం అంజిబాబు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## లోక కళ్యాణార్థం గాయత్రి మహాయజ్ఞం




**చురకలు విలేకరి,జగిత్యాల,మార్చి 3 :** మాస పౌర్ణమి మంగళవారం సందర్భంగా జగిత్యాలలోని గాయత్రి జ్ఞాన మందిర్లో గాయత్రి మహా యజ్ఞము, మృత్యుంజయ హోమం గురూజీ కాసం అశోక్ గుప్త పర్యవేక్షణ లో కొమురవెల్లి లక్ష్మీనారాయణ ఆధ్వర్యం నిర్వహించారు.ఈ 11జంటలతో హోమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పుట్టబత్తిన శంకర్, చింత శ్రీనివాస్, బొద్దున రాంగోపాల్, ఎలగందుల భూమన్న, పోచమల్ల సంపత్ రంగ శంకర్ మంచు గంగారాం గడ్డమీది గంగారం పోరండ్ల ఎలగందుల రాజు , లంబ తిరుపతి, కొమురవెల్లి లక్ష్మి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం సందర్భంగా ఆలయం మూసివేత



**చురకలు విలేకరి,ధర్మపురి,మార్చి 3 :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంతో పాటు అన్ని అనుబంధాల ఆలయాలను చంద్రగ్రహణం కారణంగా ఉదయం మూసివేశారు.మంగళవారం ఉదయం స్వామివారి కి అభిషేకం, పూజలు జరిపి మూసివేశారు.తిరిగి బుధవారం ఉదయం ఆలయాన్ని తెరిచి సంప్రోక్షణ పూజల అనంతరం భక్తులకు దర్శనం కల్పించనున్నారు.

## ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలి



**చురకలు విలేకరి,జగిత్యాల,మార్చి 3 :** ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం చైర్పర్సన్ నివాసంలో హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణ పాత్రికేయులు చైర్పర్సను హోలీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చైర్పర్సన్ మాట్లాడుతూ అందరీ జీవితాలు రంగుల మయంగా ఉండాలని, కుటుంబాల్లో ఆనందం విల్లివిరియాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐజేయు అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సంపూర్ణ చారి, బాధ్యులు హరికృష్ణ, వేణుగోపాల్, నరేష్, రాజిరెడ్డి, మనోజ్, ప్రదీప్, శ్రీధర్ రావు, దేవేందర్, లక్ష్మారెడ్డి, హరీష్, శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# లో వోల్టేజ్ సమస్య తీర్చడానికి నూతన ట్రాన్స్ఫార్మర్లు



చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 3 : లో వోల్టేజ్ సమస్య తీర్చుడానికి పన్నూర్ పంచాయతీ పరిధిలో వకీల్‌పల్లె ఫ్లాట్స్‌లో రెండు నూతన 25 కే.వి మినీ ట్రాన్స్‌ఫార్మర్‌ల ప్రారంభించినట్లు మంథని ఏ డి ఈ వంగల నారాయణ పేర్కొన్నారు. రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని వకీల్‌పల్లె ఫ్లాట్స్‌లో పెరుగుతున్న విద్యుత్ లోడ్ కారణంగా తలెత్తుతున్న తక్కువ వోల్టేజ్, తరచూ పవర్ కట్స్ సమస్యలను స్థానిక ప్రజలు పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యపై వెంటనే స్పందించిన సర్పంచ్ విద్యుత్ శాఖ అధికారులైన ఏఈ కొరండ్ల మహేందర్ రెడ్డి,ఏడీఈ వంగల వెంకటనారాయణలతో చర్చించారు. సర్పంచ్ సూచన మేరకు అధికారులు ప్రదేశాన్ని పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టారు.దీంతో వకీల్‌పల్లె ఫ్లాట్స్‌లో రెండు నూతన 25 కే.వి మినీ ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏర్పాటు చేసి సర్పంచ్ చిందం మహేష్,ఏఈ కొరండ్ల మహేందర్ రెడ్డి,ఏడీఈ వంగల వెంకటనారాయణ కలిసి ప్రారంభించారు.ఈ కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ల ఏర్పాటు వల్ల విద్యుత్ లోడ్ సమతుల్యం కావడంతో పాటు లో వోల్టేజ్ సమస్యలు తగ్గి,ముఖ్యంగా వేసవి కాలంలో కూడా నిరంతర విద్యుత్ సరఫరా అందుబాటు లోకి రానుందని తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారంలో ఎటువంటి రాజీ లేకుండా ముందుకు సాగుతున్నామని సర్పంచ్ శ్రీచిందంమహేష్ పేర్కొన్నారు .గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ భూమయ్య,లైన్ మెన్ శివప్రసాద్, జేఎల్ఎం ప్రభాకర్, వకీల్‌పల్లె ఫ్లాట్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కమాన్‌పూర్ బస్టాండ్ వద్ద హోలీ సంబరాలు



చురకలు ప్రతినిధి,కమాన్‌పూర్, మార్చి 3 : కమాన్‌పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణం వద్ద మంగళవారం హోలీ పండుగ సందర్భం గా రంగుల సందడితో కళకళలాడింది. కొమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన ఈ హోలీ సంబరాలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి.యువత అందరూ కలిసి మెలిసి ఆనందంగా పండుగను జరుపుకోవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం.గత కొన్ని సంవత్సరాలుగా నిరంతరంగా ఈ హోలీ వేడుకలను కొమ్ము శ్రీనివాస్ నిర్వహిస్తూ వస్తుండటం ప్రత్యేకంగా నిలుస్తోంది. సామాజిక ఐక్యతను పెంపొందించే ఉద్దేశంతో ప్రతి ఏడాది యువతను ఒక వేదికపైకి తీసుకువస్తున్నారు.ఈ కార్య క్రమంలో ఛత్రపతి శివాజీ యువసేన సభ్యులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పరస్పరం రంగులు చల్లి శుభాకాంక్షలు తెలుపు కుంటూ స్నేహభావాన్ని పంచుకున్నారు. కమాన్‌పూర్‌లో జరిగిన ఈ హోలీ సంబరాలు ఐక్యత,ఆనందానికి ప్రతీకగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు మచ్చ గిరిరాము, తాటికొండ శంకర్, గుర్రం లక్ష్మీమల్లు, జంగపల్లి పెద్ద శ్రీనివాస్,మల్యాల శేఖర్ గౌడ్,ఇనగంటి మురళి మనోహర్ రావు,మల్లారపు అరుణ్ కుమార్,గొట్టె సంపత్,జంగపల్లి సతీష్,జంగపల్లి చిన్న శ్రీనివాస్,మోర ప్రశాంత్,కాస రవి, దయ్యాల సురేష్,మల్యాల సంతోష్, కొమ్ము కుమార్,గుంజపడుగు సది, జంగపల్లి శేఖర్,అభి,దయ్యాల రమేష్, సాన సురేష్,జంగపల్లి అనిల్,అంజి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట మండలంలో ఘనంగా హోలీ సంబరాలు

### -హోళీ వేడుకల్లో ప్రజాప్రతినిధులు పోలీసులు జర్నలిస్టులు





చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 03 : ఎల్లారెడ్డిపేట మండలంలో మంగళవారం హోళీ పండగా సంబరాలు ఘనంగా జరిగాయి,చిన్నపిల్లలు మొదలు పెద్దల వరకు పోలీసులు జర్నలిస్టులు కార్యకర్తలు వివిధ పార్టీలకు వివిధ హోదాలలో ఉన్న నాయకులు ప్రజాప్రతినిధుల వరకు మహిళ ప్రజా ప్రతినిధులు సహితం కలిసి హోళీ పండగ సంబరాలు జరుపుకున్నారు, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో పార్టీలకతీతంగా గాంధీ విగ్రహం నుండి గ్రామపంచాయతీ వరకు అక్కడ నుండి పోలీస్ స్టేషన్ వరకు కాంగ్రెస్ బి ఆర్ ఎస్ బిజెపి పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు మహిళ ప్రజాప్రతినిధులు సైతం రంగురంగుల కల్గర్లు చేత బట్టుకొని ఒకరినొకరు చల్లుకుని హోళీ సంబరాలు జరుపుకున్నారు, సంవత్సరానికి ఒకసారి వచ్చే హోళీ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు చెప్పుకున్నారు, ఒకరి నొకరు అలింగణం చేసుకొని హోళీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకు న్నారు.మండల వ్యాప్తంగా హోళీ పండగాను కామ దహన వేడుకలు ఘనంగా జరిగాయి.హోళీ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య మండల సర్పంచుల పోరం అధ్యక్షులు దొమ్మాటినరసయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎలగందుల నరసింహులు ఉపసర్పంచ్ బండారపు బాల్రెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు బండారి బాల్రెడ్డి చెన్ని బాబు గుర్రాల రాజిరెడ్డి వంగ శ్రీకాంత్ రెడ్డి మెండే శ్రీనివాస్ యాదవ్, గంట బుచ్చాగౌడు మేగి నర్సయ్య నేవూరి వెంకట నరసింహారెడ్డి పందిళ్ల పర్శరాములుగౌడ్ ఎద్ల సందీప్,వద్నాల ఆంజనేయులు బాధ గోపి శ్రీధర్ సందుపట్ల లక్ష్మారెడ్డి యమగొండ కృష్ణారెడ్డి పద్మా రెడ్డి జర్నలిస్టులు గౌరి శంకర్ చామంతుల అనిల్ కుమార్ కోండ్లేపు జగదీశ్వర్ శ్రీరామోజీ శేఖర్ దుర్గం విజయ్ బాబు పట్టేల బాబు రవికాంత్‌గౌడ్ గుర్రాల చంద్రారెడ్డి రెడ్డి లు ఎల్లారెడ్డిపేట వార్డు సభ్యులు తదితరులు పాల్గొని హోళీశుభాకాంక్షలు తెలుపుతున్నారు



## దివ్యాంగ పురుషులకు ఫ్రీ బస్సు కల్పించడం హర్షనీయం



చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 3 : పురుష దివ్యాంగులకు ఫ్రీ బస్సు కల్పించడం హర్షనీయమనితెలంగాణ ప్రభుత్వానికి వి.ఎస్.ఎస్.ఎస్ చైర్మన్ అండ్ ఫౌండర్ డా,సురభి శ్రీధర్ ధన్యవాదాలు తెలిపారు.మహిళలతో పాటు సమానంగా దివ్యాంగ పురుషులకు కూడా ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించాలని. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వాన్ని కోరగా ,ప్రభుత్వం స్పందించి.దివ్యాంగ పురుషులకు బస్సుల్లో ఫ్రీ జర్నీఅవకాశం కల్పించింది.తెలంగాణలోని దివ్యాంగ పురుషులకు సర్కార్ తీపి కబురు అందించింది.ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఫ్రీ జర్నీ కల్పిస్తుండగా. దివ్యాంగ పురుషులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ సర్కార్ ఉత్తర్వులు ఇవ్వడం సంతోష కారం అయినప్పటికీ దివ్యాంగులతో పాటు.పురుషులందరికీ ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే బాగుంటుందని ప్రభుత్వాన్ని కోరారు. దివ్యాంగులకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదములు తెలుపుకుంటున్నాను అని డా, సురభి శ్రీధర్ తెలిపారు.

## చంద్రగ్రహణం సందర్భంగా ఆలయం మూసివేత



చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 3 : కమాన్‌పూర్ మండల కేంద్రం లోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆదివరహాస్వామి క్షేత్రాన్నిచంద్రగ్రహణం సందర్భంగా మంగళవారం మూసివేశారు.మళ్లీ బుధవారం 8 గంటలకు తెరవడం జరుగుతుందని పేర్కొన్నారు.కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ఆదివరాహస్వామి క్షేత్రానికి తాళం వేయడం జరిగింది.అర్చకులు రామాంజనేయులు,హర్ష వర్ధన్, సిబ్బంది దండే ప్రదీప్,నర్సింగం,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రంగుల లోకంలో మిత్రుల కేళి

### -అంబరాన్నంటిన హోళీ సంబరాలు



చురకలు ప్రతినిధి,హనుమకొండ మార్చి 03 : వసంత కాలం రాకతో ప్రకృతి పులకిస్తుంటే, రంగుల పండుగ హోళీ మిత్రుల మధ్య సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. కులమతాలకు అతీతంగా,చిన్నా పెద్దా తేడా లేకుండా మిత్రులందరూ ఒకచోట చేరి రంగుల కేళిలో మునిగితేలారు.ఉదయం నుంచే మిత్రులందరూ కలుసుకొని 'హోళీ శుభాకాంక్షలు'తెలుపుకుంటూ పండుగను ప్రారంభించారు.ప్రకృతికి హాని చేయని సహజసిద్ధమైన రంగులను వాడుతూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు."చదువు,ఉద్యోగాలు, ఇతర వృతుల బిజీలో పడి తరచూగా కలుసుకోలేకపోతున్నాం.కానీ ఈ హోళీ పండుగ మమ్మల్ని మళ్లీ చిన్ననాటి మిత్రులుగా మార్చేసింది. ఈ రంగుల పండుగ మా జీవితాల్లో సరికొత్త రంగులను నింపింది."అని మిత్ర బృంద సభ్యులు తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఎరుపు, పసుపు,నీలం..ఇలా రంగు రంగుల ముఖాలతో గుర్తుపట్టలేనంతగా మారిన మిత్రులు, ఆఖరికి గ్రూప్ ఫోటోలు దిగి ఈ మధుర స్మృతులను సెల్ ఫోన్‌లో బంధించుకున్నారు.ఈ వేడుక కేవలం రంగుల పండుగగానే కాకుండా,స్నేహానికి చిహ్నంగా నిలిచిపోయిందని భావించారు. ఈ వేడుకల్లో నాగెల్లి సురేష్, బొచ్చు కైలాస్,రాజు సికిందర్,చదిరిక శ్రీనివాస్ ముదిరాజ్,మంతెన సంతోష్ నేత,గాదె భాస్కర్,కొగిల చంద్రమౌళి,దామెర రాజేందర్ ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# ఆర్జీ3 ఓసీ1లో ఉత్సాహంగా హోలీ సంబరాలు

**-గనిలో సంబరాలలోనైనా ఉత్పత్తిలోనైనా ఐక్యతతో అందరం ఒకటే**

**-ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 3 :** సింగరేణి ఆర్జీ3 ఓసి1లో ఉద్యోగులు ఉత్సాహంగా హోలీ సంబరాలు చేసుకున్నారు. ఉదయం ఏడు గంటలకే రాత్రి బదిలి ఉద్యోగులు,మొదటి షిఫ్ట్‌కు వచ్చిన ఉద్యోగులతో కలిసి సూపర్వైజర్లు, టెక్నీషియన్లు,అధికారులు ఒకరికొకరు రంగులు పూసుకొని,సంబరాలలో అందరం ఒక్కటేనని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఐఎన్టియుసి కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణిలో ఓసి1 ఉద్యోగులు రక్షణతో కూడిన ఉత్పత్తి సాధిస్తూ అన్నింట ఐక్యతతో ముందుంటారని, గని పరిస్థితుల దృష్ట్యా ఏరియా చిన్నదైనా త్వరలోనే అన్ని అనుమతులతో పూర్వ పరిస్థితికి చేరుకోవాలని ఇలాగే అందరూ సుఖ సంతో షాలతో ఉండాలని గని ఆవరణలోని భద్రకాళి, మైసమ్మ అమ్మవార్లను వేడుకున్నారు.పిట్ సెక్రెటరీ తోకల ప్రవీణ్ రెడ్డి, గని మేనేజర్ రావుల పాపయ్య, అధికారులు బైరి రమేష్,కిషన్, కేవీ రమణారెడ్డి, ఎల్ వినాయక్, క్రాంతికుమార్, యూనియన్ నాయకులు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, ఎం.ప్రభాకర్ రెడ్డి,మామిడి సాంబయ్య ,కల్వల రమేష్,కోలాని వెంకటరమణ రెడ్డి,కొలిపాక సారయ్య, నరేష్ కుమార్, రాచర్ల వినయ్, రఘు, తిరుమలేశ్, రాజన్న, సతీష్, నర్సయ్య, సమ్మయ్య, కే.బుగ్గాజి, కుంట సత్యం ఈ సంబరాలలో పాల్గొన్నారు.



# గోదావరి పుష్కర ఘాట్‌లను సందర్శించిన పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి





**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (గోదావరిఖని) మార్చి 3 :** రామ గుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు రామ గుండం పోలీస్ కమీషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్,గోదావరిఖని సబ్ డివిజన్ అంతర్గం పోలీస్ స్టేషన్ పరిధి ఎల్లంపల్లి ప్రాజెక్ట్,గోలివాడ, గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి గోదావరి బ్రిడ్జ్ సమీపంలోని గోదావరి పుష్కర ఘాట్‌లను పెద్దపల్లి డీసీపీ రామ్‌రెడ్డి ప్రత్యక్షంగా సందర్శించి గోదావరి తీర ప్రాంతాల్లో పుష్కరాలు ఏర్పాట కోసం తీసుకుంటున్న చర్యల ఏర్పాట్ల పై పూర్తిస్థాయి కార్యచరణ రూపొందించాలని పలు సూచనలు చేశారు. గోదావరి తీరంలో అధిక సంఖ్యలో భక్తులు పుష్కర స్నానాలు ఆచరించి అవకాశం ఉందని ఘాట్‌ల వద్ద భక్తుల రాకపోకలు, భద్రతా ఏర్పాట్లు, బ్యారికేడింగ్, సీసీ కెమెరాల పనితీరు, లైటింగ్ సౌకర్యం, పార్కింగ్ ఏర్పాట్లు, ట్రాఫిక్ మళ్లింపులు వంటి అంశాలను డీసీపీ సవివరంగా పరిశీలించారు.ప్రత్యేకించి మహిళలు, వృద్ధులు, చిన్నారులు పుష్కర స్నానాల సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, అత్యవసర పరిస్థితుల కోసం కంట్రోల్ రూమ్, ఘాట్ పరిసరాల్లో శుభ్రత, భక్తులు సురక్షితంగా, ప్రశాంత వాతావరణంలో పుష్కర ఘాట్‌లను వినియోగించుకునేలా అన్ని శాఖల సమన్వయం తో సమగ్ర ప్రణాళిక రూపొందించి పని చేయాలని అధికారులకు డీసీపీ స్పష్టం చేశారు.డీసీపీ వెంట గోదావరిఖని ఏసీపీ రమేష్ , రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని టూ టౌన్ సీఐ ప్రసాద్ రావు, అంతర్గం ఎస్ఐ వెంకట్ పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా హోలీ వేడుకలు

**-ప్రజలకు,పోలీసు అధికారులకు,సిబ్బందికి హోలీ పండుగ శుభాకాంక్షలు**

**-అధికారులు,సిబ్బంది స్టెప్పులతో ఉత్సాహాన్ని నింపిన ఎస్పీ మహేష్ బి.గీతే**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 03 :** జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో హోలీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని, పరస్పరం శు భాకాంక్షలు తెలుపుకుంటూ సంతోషంగా వేడుకలను జరుపుకున్నారు.ఈసందర్భంగా ఎస్పీ జిల్లా ప్రజలందరికీ హోలీ పండుగ శు భాకాంక్షలు తెలియజేస్తూ,హోలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఐక్యత,కోత్త ఉత్సాహం, వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.పోలీసు కుటుంబంలో స్నేహభావం, ఐక్యత మరింత బలపడేలా ఈ వేడుకలు నిర్వహించబడినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ లు,ఆర్.ఐ లు, ఎస్.ఐ లు,సిబ్బంది పాల్గొన్నారు.



## రామాలయంలో వసంతోత్సవం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 03 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో గల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో హోలీ పండుగ సందర్భంగా మంగళవారం వసంతోత్సవం జరిగింది అర్చకులు వేణుగోపాల చారి ఉదయం ప్రత్యేక పూజలు చేసి శ్రీ సీతారామచంద్రస్వామి ఉత్సవ విగ్రహాలను ఊయాలలో ఊపారు లాలిజో పాటలు పాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి ఉత్సవ విగ్రహాలకు పూజలు చేసి భక్తులు ఉయ్యాల ఊపారు అనంతరం గోగు పువ్వుతో చేసిన రంగులను భక్తులపై చల్లి ఆనందోత్సాహాలు జరుపుకున్నారు మహిళలు మంగళారతులతో స్వామివారిని సేవించారు శివరామకృష్ణ భజన మండలి భక్తి పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి రామాలయ చైర్మన్ మోతే లక్ష్మారెడ్డి హనుమాన్ దేవాలయ చైర్మన్ లద్దునూరి హనుమాన్లు నాయకులు సిరిపురం మహేందర్ సూర నర్సయ్య తుపాకుల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు ఉద్యోగాలు సాధించిన భదవత్ జైపాల్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పాలకుర్తి) మార్చి 3 :** పాలకుర్తి మండలం బామ్లా నాయక్ తండా కు చెందిన కుల అధ్యక్షుని కుమారుడు బాదావత్ జైపాల్ (అఖిల్)బ్యాంకుకు చెందిన రెండు ఉద్యోగాల్లో తమ సత్తా చాటాడు.మంగళవారం బ్యాంకు వారు ప్రకటించిన ఫలితాల్లో రెండు ఉద్యోగాలు సాధించారు. అందుకు గాను గ్రామ మాజీ సర్పంచ్ రాజు నాయక్ ఆధ్వర్యంలో అఖిల్ కు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రస్తుత వార్డు సభ్యుడు రాజేష్ మాజీ సింగల్ విండో డైరెక్టర్ సమ్మయ్య కానిస్టేబుల్ రాజేష్, సమ్మయ్య, తిరుపతి ,మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## హోలీ రోజు తప్పని విధి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి3 :** హోలీ పండుగ రోజు పారిశుద్ధ్య కార్మికునికి తమ విధి తప్పలేదు. రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో శునకం దారిలో మరణించడంతో సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామిల ఆదేశాల మేరకు గ్రామపంచాయతీలో విధులు నిర్వహించే పరిశుద్ధ కార్మికుడు ఆ శు నకాన్ని తీసుకువెళ్లి దూర ప్రదేశాన పడవేయడం జరిగింది. సాధారణంగా పండుగల రోజుల్లో చాలామంది విశ్రాంతి తీసుకుంటారు కానీ ఆ పారిశుద్ధ కార్మికుడు తమ విధి ని మరువకుండా శునకాన్ని తీసుకుపోయి పారాయడం జరిగింది. దీంతో ఆ కార్మికు న్ని సర్పంచ్ శారద కుమారస్వామిలు కొనియాడారు. అందరం కలిసి కట్టుగా గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని పారిశుద్ధ్య రహిత గ్రామంగా తీర్చిదిద్దుకుందామని సర్పంచ్ అన్నారు.

# ఆడబిడ్డ పెళ్ళికి ప్రజా ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి అండా

### -సర్పంచ్ గడ్డం రచన చోటు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 03 :** ఆడబిడ్డల పెళ్ళికి ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అండగా ఉన్నాడని సర్పంచ్ గడ్డం రచన చోటు అన్నారు,తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గ్రామ పంచాయతీ పరిధిలోని బైక అనూష,గోరంట్ల దీపికా ,దూస మాళవిక,గోవిందు సుష్మిత, అంకారపు మానస,వేముల విజ్ఞ సాయి,సంగంశిల్ప,వంగల స్వాతి, వేములశృతి,మక్కల అంజలి,బడుగు శివాని,అడిబా అను లబ్ధిదారులందరికీ




కల్యాణ లక్ష్మి ఒక లక్ష 116 రూపాయల చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఒక్కొక్కరికి అందజేశారు.ఈ సందర్భంగా గ్రంథాలయ చేర్మెన్ నాగుల సత్యనారాయణ గౌడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చెర్మన్ వేల్పుల స్వరూప తిరుపతి రెడ్డిలతో పాటు ఏఎంసి డైరెక్టర్ల సమక్షంలో లబ్దిదారులకు అండగా ఆడబిడ్డ పెళ్ళికి ప్రజా ప్రభుత్వం సహాయంగా (1,00, 116)అక్షరాల ఒక లక్ష,నూట పదహారు రూపాయలు ఎంతో సహాయంగా ఉంటుందని సర్పంచ్ గడ్డం రచన చోటు తెలిపారు. కల్యాణలక్ష్మి చెక్కుల లబ్దిదారులందరు రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఒ వేములవాడ శాసనసభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ సంగీతం శ్రీనివాస్, తంగాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్ (టోనీ) లకు సర్పంచ్ తో పాటు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# నేటి నుండి ధర్మపురీశుల తెప్పోత్సవాలు

### -కోనేటి నీటిపై నారసింహ, వేంకటేశ్వర ప్రదక్షిణలు

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

దక్షిణ కాశిగా , హరిహర క్షేత్రంగా , నవనారసింహ క్షేత్రాలలో నొకటిగా వాసికెక్కిన సాంప్రదాయాల సిరియైన ధర్మపురి క్షేత్రంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో అంతర్భాగంగా శ్రీ ఉగ్ర నారసింహ, శ్రీవేంకటేశ్వర స్వాముల తెప్పోత్సవ, డోలోత్సవాలు మార్చి 4,5వ తేదీలలో బుధ, గురు వారాలలో వరుసగా జరుగ నున్నాయి. ధర్మ పురి పట్టణ నడి బొడ్డున వెలసి విశేష పౌరాణిక, చారిత్రిక, ఐతి హాసిక ప్రాధాన్యతను కలిగిన,దక్షిణ భారతావని లోనే అతిపెద్దదిగా భావించబడే బ్రహ్మ పుష్కరిణి (కోనేరు )లో మూడు రోజులు పగలు మూడు గంటల నుండి రాత్రి తొమ్మిది వరకు నిర్వహించే కార్యక్రమా లలో స్వాముల ఉత్సవ మూర్తులను ప్రత్యేక ప్రత్యేక నిర్మిత బల్లకట్టుపై ఆశీనుల గావించి, కోనేటి నీటిపై ఐదు ప్రదక్షిణలు గావించడం అనా దీగా క్షేత్రంలో ఆచరిస్తున్న సత్సాంప్రదాయం. హిరణ్య కశిపుని సంహారానంతరం, ఉగ్రనారసింహుని శాంతింప జేసేందుకు



బ్రహ్మాది దేవతలు తపో, యజ్ఞ ధ్యానాది సత్కర్మల నొనరించిన నేపథ్యంలో, బ్రహ్మ తన మంత్ర దండంతో ఈ క్షేత్రంలో భూమిన త్రవ్వి కుండమును నిర్మించి, అందలి జలమున స్నానమాడి, శ్రీనృసింహుని గురించి తపమొనరించి, అనుగ్రహం పొంది ఆ దేవదేవుని మందిరాన వసింపుమని వరం పొందడం జరిగిం దని, బ్రహ్మ దేవుడు స్నానమాచరించిన స్థలానికే "బ్రహ్మ పుష్కరిణి", యని పేరు వచ్చినదని పృథు మహారాజుకు నారదమునీం ద్రుడు వివరించి నట్లు నైమిశా రణ్యంలో శౌనకాది మహర్షులకు సూత పౌరాణికులు చెప్పినట్లు స్కంద, బ్రహ్మాండ పురాణ అంతర్గత క్షేత్ర మహాత్మ్యం ప్రాచీన గ్రంథాలు విశదీకరిస్తున్నాయి. సంతాన హీనుడైన లక్ష్మణుడను బోయరాజు, నారద మునీంద్రుని ద్వారా నారసింహ మంత్రో పదేశం గావింపబడి, ఆ మంత్ర జప బల ముచే పుత్ర ప్రాప్తి నొందెనని, అయితే లక్ష్మణునకు ధర్మపురి క్షేత్రంలో నిద్రించిన సమయంలో స్వప్నమందు శ్రీనృసింహుడు దర్శనమిచ్చి బ్రహ్మ పుష్కరిణికి నలు వైపులా సోపానాలు , మధ్య బాగాన వేదికను, శ్వేత వరాహ తీర్థం నుండి కోనేరు లోనికి జలము వచ్చు మార్గమును నిర్మింపుమని ఆజ్ఞాపించెను అని, భగవదా దేశానుసారం, ఆ ఎరుకల రాజు అన్నియూ నిర్మించి, అందులకై అయిన ఖర్చును రాసి పెట్టెనని, ఫలితంగా నృసింహుడు ఆగ్రహించి పుష్కరిణికి రానని ప్రకటించి, తిరిగి లక్ష్మణుని ప్రార్థన పై, ప్రతి సంవత్సరం పాలుణ శుక్ల పూర్ణిమనాడు, విహారార్థం సుముఖుడనై ఏతెంచ గలనని వరమిచ్చినట్లు పురాణాలు స్పష్ట పరుస్తున్నాయి. ఉదయగిరి సీమను ఏలిన రాయల దండులో కరీంనగరం మండలం లోనికి ప్రవేశించిన జూపల్లి సంతతిలోని వాడగు జూపల్లి ధర్మా రాయుడు , తన నాటికేయున్న బ్రహ్మపుష్కరిణి నలువైపులా సోపానాలను, మధ్యలో వేదికను నిర్మింప జేసెనని, తరువాత శాలివాహన శకం 1566 పార్థివ సంవత్సరంలో (క్రీ.శ.1645 ) చింతల నరుస బోయని కుమారుడగు తిరుమలయ పుష్కరిణి చుట్టూ ప్రాకారం మధ్య వేదికపై భోగ మండపం నిర్మింప జేసి దీపారాధనలతో , ఓడలోన మహోత్సవముతో శ్రీనృసింహుని కొలిచెనని పుష్కరిణిలోని శాసనం ద్వారా తెలుస్తున్నది. ఇంతటి పౌరాణిక, చారిత్రిక నేపథ్యం కలిగిన స్వామివారి కోనేరులో స్థానిక దైవాల తెప్పోత్సవ, డోలోత్సవాల నిర్వహణకై దేవస్థానం సకల ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నది. ఈఓ శ్రీనివాస్, జక్కు రవీందర్ నేతృత్వంలోని ధర్మ కర్తల మండలి సభ్యులు, సూపరింటెండెంట్ కిరణ్, సిబ్బంది విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఆశ్రమ చిన్నారుల మధ్య సేవా సందడి

### - ఘనంగా విడ్ కన్స్ట్రక్షన్స్ 6వ వార్షికోత్సవ వేడుకలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 3 :** పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీలో సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతున్న విడ్ కన్స్ట్రక్షన్స్ అండ్ ప్లానర్స్ సంస్థ, తన 6వ వార్షికోత్సవాన్ని రామగుండంలోని తబితా ఆశ్రమంలో సోమవారం సేవా కార్యక్రమాలతో అర్థవంతంగా నిర్వహించింది. సంస్థ డైరెక్టర్ పి. వినోద్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు చిన్నారుల



కిలకిలారావాలతో హర్షాతిరేకంగా మారాయి.వేడుకల సందర్భంగా ఆశ్రమంలోని పిల్లలకు అన్నదానం నిర్వహించారు. స్వయంగా వినోద్ కుమార్ చిన్నారులకు భోజనం వడ్డిస్తూ.. వారి క్షేమం గురించి ఆరా తీశారు. పిల్లలతో ఆత్మీయంగా మమేకమై వారి భవిష్యత్తు ఆశయాల గురించి తెలుసుకొని ప్రోత్సాహకరమైన సందేశాలు అందించారు.ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ... "సంస్థ అభివృద్ధి చెందుతూ సమాజానికి తోడ్పడటం మా లక్ష్యం. వ్యాపార విజయంతో పాటు సేవా కార్యక్రమాలను కొనసాగించడం మా బాధ్యతగా భావిస్తున్నాం" అని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో సంస్థ సిబ్బంది కూడా పాల్గొని చిన్నారులతో సమయం గడిపారు. ఆశ్రమ నిర్వాహకులు సంస్థ సేవాభావాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా హోలీ వేడుకలు



**చురకలు విలేకరి,ధర్మపురి,మార్చి 3 :** ధర్మపురి పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు.హోలీ పండుగ సందర్భంగా చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ ఉత్సవాలు జరుపుకున్నారు. ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, మున్సిపల్ సిబ్బంది తో కలిసి హోలీ పండుగ వేడుకలు జరిపారు. యువకులు విధులలో తిరుగుతూ తమ మిత్రులకు రంగుల తల్లి వేడుకలు జరుపుకున్నారు. మున్సిపల్ కమిషనర్ మామిళ్ల శ్రీనివాస్ రావు, మేనేజర్ బాలే గంగాధర్,వైస్ ఛైర్మన్ ఇందరపు రామయ్య, కౌన్సిలర్ లు,చిపిరిశెట్టి రాజేష్,ఓజ్జల లక్ష్మణ్, కొమిరెల్లి పవన్,చుక్క సంధ్య, మున్సిపల్ కార్మికులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బకాయిలు ప్రభుత్వం ఏక మొత్తంలో చెల్లించాలి



**చురకలు విలేకరి,జగిత్యాల,మార్చి 3 :** మార్చి నెల 2024నుండి ఇప్పటి వరకు రిటైర్డు అయిన ఉద్యోగులు,ఉపాధ్యాయుల నుండి కేవలం 2024 ఆగస్టు నెల వరకు రిటైర్డ్ అయిన వారికి ఒక్కొక్కరికి ఒక గ్రాట్యూటి పద్దు పదహారు లక్షలు మాత్రమే అందించారని విశ్రాంత ఉపాధ్యాయులు కొండపలుకుల నర్సింగరావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు రిటైర్డ్ అయిన వారి బకాయిలు వెంటనే చెల్లిస్తే ప్రభుత్వం మీద భారం పడేది కాదని,రిటైర్డ్ వారికి బాధలు తప్పేవన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా బకాయిలు అందకుండానే వివిధ కారణాలతో ఇప్పటి వరకు 74 మంది చనిపోయారన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం రిటైర్డ్ అయిన వారి బాధలు అర్థం చేసుకొని, న్యాయంగా అందాల్సిన బకాయిలన్ని ఏక మొత్తంలో వెంటనే విడుదల చేయాలని నర్సింగరావు ప్రభుత్వాన్ని కోరారు.

## టిఎన్జివోల ఆధ్వర్యంలో హోలీ సంబరాలు



**చురకలు విలేకరి,జగిత్యాల,మార్చి 3 :** జగిత్యాల జిల్లా టిఎన్జివోల సంఘం అధ్యక్షుడు మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎన్జివోలు జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్లను కలిసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్లు బిఎస్.లత, రాజగౌడ్లు మాట్లాడుతూ హోలీ పండుగ అందరి జీవితాల్లో సుఖ సంతోషాలను తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రెసా జిల్లా అధ్యక్షులు యం.డి.వకీల్, కలెక్టరేట్ పరిపాలనాధికారి షాదాబ్ హకీమ్, ఈడిఎం మమత, కృష్ణ, ఖాజీమ్, టీఎన్జీఓ జిల్లా నాయకులు మహమూద్, సాహెద్ బాబు, రవిందర్, రాజేశం, సుగుణాకర్, హరిప్రసాద్, ప్రమోద్ కుమార్, మునిందర్, విక్రమ్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు అరుణ, ముజాహిద్ ఖాన్, నారాయణ, భాగ్య, ఉద్యోగులు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలి

**-అన్ని మౌలిక వసతులు కల్పించి, వినియోగంలోకి తీసుకురావాలి**
**-మహిళా సమాఖ్య భవనాలను త్వరితగతిన నిర్మించాలి**
**-కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులపై కలెక్టర్ సమీక్ష**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట, మార్చి 03 :** పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న అంగన్వాడీ, గ్రామపంచాయతీ, హెల్త్ సబ్ సెంటర్స్ తుది దశ భవన నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ,15 ఆర్థిక సంఘం నిధులు, ఎన్ హెచ్ ఎం, డీఎంఎఫ్టీ ఇతర నిధులతో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మహిళా సమాఖ్య,గ్రామ పంచాయతీ, అంగన్వాడీ భవనాలు,అంగన్వాడీలు, ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్స్, ప్రహరీల నిర్మాణాలు,కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లో నిర్మాణ పనులపై జిల్లా సమీకృత కార్యాలయాల సము దాయం లో ఆయా శాఖల జిల్లా అధికారులతో సోమవారం కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలోని వివిధ మండలాలకు మంజూరు చేసిన మహిళా సమాఖ్య భవనాల పనులను మూడు రోజుల్లో మొదలుపెట్టాలని, ఇప్పటికే ప్రారంభించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా మహిళా సమాఖ్య భవన పనులను ప్రణాళిక ప్రకారం వేగంగా పూర్తి చేసి అందు బాటులోకి తీసుకురావాలని సూచించారు. తుది దశలో ఉన్న గ్రామపంచాయతీ, అంగన్వాడీ, హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణ పనులను ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా భవనాల్లో నీటి, విద్యుత్, టాయిలెట్ సౌకర్యం అందుబాటులోకి తీసుకువచ్చి ప్రారంభానికి సిద్ధం చేయాలని సూచించారు. వివిధ గ్రామాల్లో ఇంకా ప్రారంభించని పనులపై ఆయా మండలాల ఎంపీడీవోలు ప్రత్యేక దృష్టి సారించాలని, ఆయా సమస్యలను పరిష్కరించాలని, త్వరితగతిన పనులను పూర్తి చేసేలా చొరవ తీసుకోవాలని ఆదేశించారు. ఎంపీడీవోలు తమ పరిధిలోని ఏపీవోలు, పంచాయతీరాజ్ శాఖ ఏఈలతో సమావేశం ఏర్పాటు చేయాలని, తమ మండలాలకు ఏఏ నిర్మాణాలు మంజూరయ్యాయి? వాటి ప్రస్తుత పరిస్థితి పై ఆరా తీయాలని, పనుల పురోగతిపై సమాచారం తెలుసుకోవాలని ఆదేశించారు. తమ మండలాలలో నిర్మిస్తున్న భవనాలు, టాయిలెట్లు ఇతర అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షించాలని ఏమైనా సమస్య ఉంటే పరిష్కరించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ ఈఈ, డీఆర్డీఓ, డీడబ్ల్యూఓ, డీఈఓ తమ పరిధిలో పనులపై తమ అధికారులు, సిబ్బందితో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించాలని, క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో పరిసరాల పరిశుభ్రత కోసం డస్ట్ బిన్, పిల్లలు చేతులు కడుక్కునేందుకు హ్యాండ్ వాష్ అందుబాటులో పెట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో పారిశుధ్య పనులను పక్కాగా చేయాలని, దీనిపై జిల్లా పంచాయతీ అధికారి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకునేలా ఉపాధి హామీ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ప్రతి అభివృద్ధి నిర్మాణ పనులను గడువులోగా పూర్తి చేయాలని, ఎప్పటికప్పుడు పనుల పురోగతిని ఆయా శాఖల జిల్లా అధికారులు సమీక్షించాలని, వాటి పురోగతిని పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు.

**సమావేశంలో డీఆర్డీఓ గీత,** జడ్పీ సీఈవో వినోద్ కుమార్, పంచాయతీ రాజ్ శాఖ ఈఈ సుదర్శన్ రెడ్డి, డీడబ్ల్యూఓ లక్ష్మీరాజం, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్, ఎంపీడీవోలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# వేంకటేశ్వర స్వామి రథోత్సవం




**-రథబలి హరణం ,వేధమత్రోచరణ మధ్య రథయాత్ర**
**-ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**
**-జాతరలో పాల్గొన్న భక్తులు,గ్రామస్తులు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (03) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో అతిపురాతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి మెదలు రాత్రి 12 గంటల వరకు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. యజ్ఞ అర్చకులు చక్రపాణి అగమ నర్సింహామూర్తి చార్యులు స్వామివారి ములవిరార్ కు పంచామృత లతో అభిషేకం చేసీ ఉత్సవమూర్తులను ప్రత్యేక పుజలు నిర్వహించారు. రాత్రి రథయాత్ర కోసం బలిహరణం చేసి వెంకటేశ్వర స్వామి, అలివేలు మంగమ్మ లను రథంలోకీ తిసుకోచ్చి రథబలి తదితర పుజలను వేధమత్రోచరణ మధ్య నిర్వహించారు. అనతరం గ్రామంలోని ప్రధాన విదు లలో స్వామి వారి రథయాత్ర జరిగింది. స్వామి వారు అలయం కు చెరిన తర్వాత అర్చకులు స్వామి వారి ఉత్సవ ముర్తులతో నృత్యం చేశారు. అనతరం పడిత సత్కరం జరిగింది, జాతర వేడుకలలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నరు.
ఈకార్యక్రమంలో దేవలయకమిటీ సభ్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు ,మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## రొంపికుంటలో
# ఘనంగా ఇఫ్తార్ విందు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్, మార్చి 3 :** కమాన్‌పూర్ మండలం లోని రొంపికుంట గ్రామ మస్జిద్‌లో రంజాన్ పవిత్రమాసాన్ని పురస్కరించు కుని ప్రతిరోజూ ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మండల కాంగ్రెస్ మైనారిటీ నాయకుడు మెహరాజ్ అహ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ విందు స్థానికంగా ఐక్యత,సహనానికి ప్రతీకగా నిలుస్తోంది. మంగళవారం జరిగిన ఇఫ్తార్ కార్యక్ర మానికి రొంపికుంట గ్రామ సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్‌ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా మస్జిద్ కమిటీ అధ్యక్షుడు జమీరుల్లా ఖాన్ శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. పండుగ ఆత్మను ప్రతిబింబించేలా పరస్పర గౌరవంతో కార్యక్రమం సాగింది. ఈ విందులో కమాన్‌పూర్ యువజన కాంగ్రెస్ పార్టీ టౌన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి ముజాహిద్, సయ్యద్ నజీబ్, ఎండి హైమద్ హుస్సేన్, అఫ్రోజ్ ఖాన్, అబ్రాజ్, ఇర్ఫాన్, అస్మత్, మోసిన్, షాహుల్ తదితరులు పాల్గొన్నారు. మత భేదాలకు అతీతంగా సామాజిక సౌభ్రాతృత్వాన్ని చాటిచెప్పే విధంగా ఇఫ్తార్ విందు నిర్వహించడం గ్రామంలో విశేషంగా నిలిచింది.

# కారు ద్విచక్ర వాహనం ఢీ



**-ఘటనా స్థలంలో తగలబడిన ద్విచక్ర వాహనం**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట, మార్చి 03 :** ఎల్లారెడ్డిపేట మండలం రాగట్లపల్లి- పదిర గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనం మంటల్లో తగలబడి అంటుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. సిరిసిల్ల నుండి ఎల్లారెడ్డిపేట వైపు వస్తున్న కారు ఎల్లారెడ్డిపేట నుండి సిరిసిల్ల వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు వృద్ధులు వాహనం పై నుండి ఎగిరిపడ్డారు. ఈ సంఘటనలో వృద్ధురాలి కాలు విరగగా వృద్ధుడికి స్పృహ తప్పి పడిపోయాడు. ఈ సంఘటనలో ద్విచక్ర వాహనం పూర్తిగా అగ్నికి ఆహుతాయింది. ఇట్టి రోడ్డు ప్రమాద సంఘటనపై ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.